చుక్కాపూర్‌లో భక్తుల సందడి

మాచారెడ్డి, డిసెంబర్ 1: మండలంలోని చుక్కాపూర్ అటవీ ప్రాంతంలో కొలువైన శ్రీల క్ష్మీనృసింహస్వామి ఆలయానికి ఆదివారం భక్తులు పెద్దసంఖ్యలో తరలి వచ్చారు. జిల్లా నలుమూలలతోపాటు ఇతర జిల్లాల నుంచి వచ్చిన భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి ఒడి బియ్యం పట్టె నామాలు, కోర మీసాలు, కండ్లు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కొత్త వాహనాలకు పూజలు చేయించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు సౌకర్యాలు కల్పించారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

నాగిరెడ్డిపేట, డిసెంబర్ 1: మండల కేంద్రం గోపాల్‌పేటలో ఆదివారం మధ్యాహ్నం రెండు నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. గోపాల్‌పేటలో రోడ్డు విస్తరణ పనులను చేపడుతున్న నేపథ్యంలో విద్యుత్ సరఫరాను అధికారులు నిలిపివేశారు. దీంతో పలువురు వ్యాపారులు ఇబ్బంది పడ్డారు.

'రైతు పండుగతో ఒరిగిందేమీ లేదు'

నాగిరెడ్డిపేట, డిసెంబర్ 1: సీఎం రేవంత్‌రెడ్డి నిర్వహించిన రైతు పండుగతో అన్నదాతలకు ఏం లాభం లేదని జడ్పీటీసీల ఫోరం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి మనోహర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. రైతులకు ఏమైనా వరాలు కురిపిస్తాడని ఆశించిన వారికి నిరాశే మిగిలిందన్నారు. ఏం సాధించామని రైతు పండుగ నిర్వహించారో అర్థం కావడం లేదని ఆయన ఎద్దేవా చేశారు.

జమీల్ అహ్మద్‌కు బ్లడ్ మోటివేటర్ అవార్డు

అవార్డు అందుకుంటున్న జమీల్ అహ్మద్

లింగంపేట(తాడ్వాయి), డిసెంబర్ 1: తాడ్వాయి మండలంలోని సంగోజీవాడి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న జమీల్ అహ్మద్ ఉత్తమ బ్లడ్ మోటివేటర్‌గా కామారెడ్డి అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఆదివారం వరల్డ్ ఎయిడ్స్ డే సందర్భంగా కామారెడ్డిలోని కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అతడికి అవార్డు ప్రదానం చేశారు. కార్యక్రమంలో వైద్యశాల ప్రొఫెసర్ డాక్టర్ ఫరీదా తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

బహుమతి అందుకుంటున్న విద్యార్థి

ఎల్లారెడ్డి రూరల్/ లింగంపేట/ రాజంపేట, డిసెంబర్ 1: కలెక్టర్ ఆదేశాల మేరకు పాఠశాల విద్యార్థులకు 'తరగని శక్తి వనరులు' అనే అంశంపై ఆదివారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఎల్లారెడ్డి జడ్పీ బాలికల పాఠశాలలో నిర్వహించిన పోటీల్లో 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు. మోడల్ హైస్కూల్ విద్యార్థిని మానస, అడ్విలింగాల్‌కు చెందిన అఖిల, ఎల్లారెడ్డికి చెందిన శ్రీనిధి మొదటి మూడు స్థానాల్లో నిలిచారని ఎంఈవో వెంకటేశం తెలిపారు. విజేతలకు బహుమతులను అందజేశారు. లింగంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పోటీలో రాము యాదవ్, లక్ష్మణ్ యాదవ్, సాయివర్ధన్ విజేతలుగా నిలువగా.. వారికి బహుమతులను అందజేసినట్లు ఎంఈవో షాకల్ అలీ తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం సిద్ధిఖీ, ఉపాధ్యాయుడు యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు. రాజంపేటలోని కస్తూర్బా పాఠశాలలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు ఎంఈవో పూర్ణచందర్రావు బహుమతులను అందజేశారు.

ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి

- అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి
- కామారెడ్డిలో వరల్డ్ ఎయిడ్స్ డే
- ఐఎంఏ, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహణ

ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కోసం రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, అధికారులు

కామారెడ్డి, డిసెంబర్ 1: ఆరోగ్యం విషయంలో ప్రతిఒక్కరూ జాగ్రత్త వహించాలని అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. వరల్డ్ ఎయిడ్స్ డేను పురస్కరించుకొని ఇండియన్ మెడికల్ అసోసియేషన్, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. ఎయిడ్స్ వ్యాధిపై అందరికీ అవగాహన ఉండాలన్నారు. కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ అరవింద్ గౌడ్, వైద్యులు వెంకట్, రమణ, వెంకటేశ్వర్, పుట్ట మల్లికార్జున్, రవీందర్ రెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు శ్యామ్‌గోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో వరల్డ్ ఎయిడ్స్ డే..

కామారెడ్డిలోని కలెక్టరేట్ వద్ద నిర్వహించిన ర్యాలీని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎయిడ్స్ వ్యాధి సోకిన వారు క్రమం తప్పకుండా మందులు వాడితే అందరి లాగే జీవించే అవకాశం ఉంటుందని తెలిపారు. అనంతరం ఎయిడ్స్‌పై అవగాహన పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రాధిక, ప్రభుత్వ దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ ఫరీద, ఏఆర్టీ నోడల్ ఆఫీసర్ డాక్టర్ శరత్, మెడికల్ ఆఫీసర్ స్నేహ తదితరులు పాల్గొన్నారు.

కాలభైరవుడిని దర్శించుకున్న జిల్లా జడ్జి

పూజ చేస్తున్న జడ్జి దంపతులు

రామారెడ్డి, డిసెంబర్ 1: రామారెడ్డి మండలంలోని ఇసన్నపల్లి – రామారెడ్డి గ్రామాల్లో వెలసిన శ్రీ కాలభైరవస్వామిని జిల్లా సివిల్ జడ్జి వరప్రసాద్ ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా జడ్జి దంపతులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆయనతోపాటు హైకోర్టు న్యాయవాదులు కూడా ఆలయానికి రాగా.. పూజారి శ్రీనివాస్ శర్మ వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దర్శన అనంతరం ఆలయ ఈవో ప్రభురాంచంద్రం వారికి స్వామివారి చిత్ర పటం అందజేసి శాలువా కప్పి సత్కరించారు. ఆలయ సిబ్బంది లక్ష్మణ్, నాగరాజు, భరత్ తదితరులు పాల్గొన్నారు.

పాటల సీడీ ఆవిష్కరణ

సీడీని ఆవిష్కరిస్తున్న ఆర్గొండ గ్రామస్తులు

రాజంపేట్, డిసెంబర్ 1: ప్రముఖ గేయ రచయిత గపూర్ శిక్షణ రచించి, పాడిన 'నిహారిక' పాటల సీడీని ఆర్గొండ గ్రామస్తులు ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గపూర్ శిక్షక్ మాట్లాడుతూ.. తనకు ఇష్టమైన ఆర్గొండ గ్రామంలో పూర్వ విద్యార్థులు, గ్రామస్తుల మధ్య వీడియో సీడీని పరిచయం చేయడం ఆనందంగా ఉన్నదన్నారు. తన చానల్‌ని సబ్‌స్క్రైబ్ చేసుకొని ఆదరించాలని కోరారు.

సింహగర్జనకు తరలిన మాల కులస్తులు

ఎల్లారెడ్డి నుంచి తరలివెళ్తున్న మాల కులస్తులు

లింగంపేట నుంచి..

బాన్సువాడలో నినాదాలు చేస్తున్న మాల కులస్తులు

ఎల్లారెడ్డి రూరల్/ లింగంపేట/ బాన్సువాడ/ పెద్దకొడప్‌గల్, డిసెంబర్ 1: హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో ఆదివారం నిర్వహించిన మాలల సింహగర్జనకు జిల్లాలోని పలు మండలాల నుంచి మాల కులస్తులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. ఎస్సీ వర్గీకరణను నిరసిస్తూ మాలలు సింహగర్జనను నిర్వహించారు. ఎల్లారెడ్డి నుంచి దళిత ఐక్య వేదిక కార్యాచరణ మహాసభ, తెలంగాణ యువజన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు టీఎన్ రమేశ్ ఆధ్వర్యంలో నాయకులు చిన్న సాయిలు, మహేందర్, ప్రదీప్ కుమార్, ఎల్ల కిషన్, సాయిలు, గోపాల్, పెద్ద సాయిలు, శ్రావణ్, శివ, మంజునాథ్ తదితరులు తరలివెళ్లారు.లింగంపేటలోని అంబేద్కర్ విగ్రహానికి మాల కులస్తులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సింహగర్జనకు తరలివెళ్లారు. లింగంపేట నుంచి మాజీ ఎంపీపీ, వైస్ ఎంపీపీలు ముదాం సాయిలు, నీరడి సంగమేశ్వర్, సర్పంచులు ఫోరం మాజీ మండలాధ్యక్షుడు బండి రాజయ్య, అంబేద్కర్ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సురేందర్, నాయకులు ఊశయ్య, ముదాం రవి, సాయిబాబా, విఠల్, స్వామి, నాగయ్య, సాయిలు, బాల్‌రాజ్ తరలివెళ్లారు. బాన్సువాడ పట్టణంలోని పాత బాన్సువాడ నుంచి డీజే చప్పుళ్లతో మాలలు ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మున్సిపల్ కౌన్సిలర్ దొన్కంటి వెంకటేశ్‌తోపాటు సాయిలు, సుదర్శన్, ప్రసాద్, శివ తదితరులు హైదరాబాద్ తరలివెళ్లారు. పిట్లం నుంచి తరలివెళ్లిన వారిలో మాల సంఘం రాష్ట్ర నాయకుడు అయ్యాల సంతోష్, మాల సంఘం ప్రధాన కార్యదర్శినీరుడి మైసయ్య, జుక్కల్ నియోజక వర్గ అధ్యక్షుడు అర్జున్, రాములు, శాంతాపూర్ సాయిలు, సాయిలు, శంకర్, రమేశ్ తదితరులు ఉన్నారు.

పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

తపస్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి రామకృష్ణారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న తపస్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి రామకృష్ణారెడ్డి

బాన్సువాడ, డిజెంబర్ 1: డీఏ, పీఆర్సీ, పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని తపస్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి రామకృష్ణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాన్సువాడ పట్టణంలోని సరస్వతీ శిశుమందిర్‌లో ఆదివారం నిర్వహించిన తపస్ జిల్లా కార్యనిర్వాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన నాలుగు డీఏలు, పీఆర్సీ, పెండింగ్‌లో ఉన్న బిల్లులను అన్ని ఆరునెలల్లో విడదల చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఏడాది పూర్తవుతున్నా సమస్యలు పరిష్కరించలేదని తెలిపారు. తపస్ రాష్ట్రశాఖ పిలుపుమేరకు ఈనెల 17వ తేదీన హైదరాబాద్‌లో మహాధర్నా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఏబీఆర్ఎస్ఎం బాధ్యుడు పాలేటి వెంకట్రావ్, తపస్ జిల్లా అధ్యక్షుడు పులగం రాఘవ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బూనేకర్ సంతోష్, రాష్ట్ర బాధ్యుడు రమేశ్ కుమార్, మహిళా కార్యదర్శి ఉమాదేవి, జిల్లా కోశాధికారి లక్ష్మీపతి, రామకృష్ణ, శోభన్‌బాబు, రాజశేఖర్, ఆంజనేయులు, వేద్‌ప్రకాశ్, ఆయా మండలాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి రూ.2.51లక్షల విరాళం

విరాళాన్ని అందజేస్తున్న ఐలాపూర్ కుర్మ సంఘం బాధ్యులు

లింగంపేట, డిసెంబర్ 1: లింగంపేటలోని మత్తడి పోచమ్మ ఆలయానికి ఐలాపూర్ గ్రామానికి చెందిన కుర్మ సంఘం సభ్యులు 2.51లక్షల రూపాయల విరాళాన్ని ఆదివారం అందజేశారు. ఆలయ అభివృద్ధి కోసం తమవంతు సహకారం అందజేసినట్లు సంఘం సభ్యులు తెలిపారు. ఐలాపూర్ గ్రామ మున్నూరుకాపు సంఘం సభ్యులు రూ.50,116 విరాళాన్ని ప్రకటించారు.

అయ్యప్ప ఆలయానికి..

బాన్సువాడ, డిసెంబర్ 1: బాన్సువాడ అయ్యప్ప ఆలయంలో శాశ్వత అన్నదాతగా నిలిచేందుకు పట్టణానికి చెందిన బి.నాగేశ్వర్‌రావు కుటుంబీకులు రూ.51,116 విరాళాన్ని ఆలయ కమిటీ బాధ్యులకు ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో గురుస్వామి శంకర్, మాలధారులు తాటి ప్రశాంత్, చిదుర సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనం

రామారెడ్డి, డిసెంబర్ 1: సదాశివనగర్ మండలం ఉత్తునూర్‌లో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. 1995-96 ఎస్సెస్సీ బ్యాచ్‌నకు చెందిన విద్యార్థులు 28 ఏండ్ల అనంతరం కలుసుకున్నారు. ఒకరికొకరు ఆప్యాయంగా పలుకరించుకున్నారు. చిన్ననాటి విషయాలను నెమరువేసుకున్నారు. పాఠశాల అభివృద్ధికి తమవంతు సహకారం అందించాలని నిర్ణయించుకున్నారు. సాయంత్రం వరకు సరదాగా గడిపారు.

ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన 1995-96 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు

బాన్సువాడ సీఐ అశోక్‌తో కొత్తగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లు

విధుల్లో చేరిన కొత్త కానిస్టేబుళ్లు

బాన్సువాడ/ రామారెడ్డి, డిసెంబర్ 1: ఇటీవల శిక్షణ పూర్తిచేసుకున్న 14మంది కానిస్టేబుళ్లు బాన్సువాడ పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం రిపోర్టు చేశారు. బాన్సువాడ సీఐ అశోక్‌ను వారు కలిశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. శాంతిభద్రతల పరిరక్షణకు కృషిచేయాలని, ప్రజలతో మమేకమై ఉండాలని వారికి సూచించారు. రామారెడ్డి పోలీస్‌స్టేషన్‌లో ఏడుగురు కొత్త కానిస్టేబుళ్లు విధుల్లో చేరారని ఎస్సై నరేశ్ తెలిపారు. వారి చేరికతో శాంతిభద్రతల పరిరక్షణ మరింత సౌలభ్యంగా మారిందని ఎస్సై అన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్
PLOT FOR SALE
★డిచ్‌పల్లి టు ఆర్మూర్ వెళ్లే మెయిన్ రోడ్ నుండి 50 మీటర్ల దూరంలో మార్కెట్ దగ్గర 24x76 = 202 Sq.yads. మరియు 34x27 = 102 Sq.yds. ప్లాట్లు అమ్మకానికి కలవు. Ph: 9396411685, 9493984827.
NT-326605
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే.
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

బాన్సువాడలో నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రామారెడ్డిలో ముదిరాజ్ కులస్తులు

గాంధారిలో..

పోలీసు కిష్టయ్యకు ఘన నివాళి

- చిత్ర పటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసిన ముదిరాజ్ కులస్తులు

కామారెడ్డి/ లింగంపేట/ గాంధారి/ బాన్సువాడ/ రామారెడ్డి/ బిచ్కుంద, డిసెంబర్ 1: తెలంగాణ అమరుడు పోలీసు కిష్టయ్య వర్ధంతి సందర్భంగా ముదిరాజ్ సంఘ సభ్యులు ఆదివారం నివాళులర్పించారు. ఆయన విగ్రహాలు, చిత్ర పటాలకు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. కామారెడ్డిలోని నిజాంసాగర్ చౌరస్తాలో ఉన్న కానిస్టేబుల్ కిష్టయ్య విగ్రహానికి ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పున్న రాజేశ్వర్ పూలమాల వేసి నివాళులర్పించారు. రాష్ట్రసాధన కోసం పిస్తోల్‌తో కాల్చుకొని అసువులు బాసిన అమరుడు అని కొనియాడారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు గజ్జల భిక్షపతి, నాయకులు నీలకంఠం, బట్టు విఠల్, బాలరాజు, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నీల నాగరాజు, గిరిజన విద్యార్థి సంఘం అధ్యక్షుడు వినోద్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. రామారెడ్డిలో నిర్వహించిన కార్యక్రమంలో ముదిరాజ్ కులస్తులు గుర్జకుంట స్వామి, ఉసికె సాయిలు, పీజీ ప్రసాద్, బీపేట లింబాద్రి, సత్యనారాయణ పాల్గొన్నారు. లింగంపేటలోని పెద్దమ్మ ఆలయం వద్ద పోలీసు కిష్టయ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు సాయిలు, అశోక్, క్రాంతికుమార్, బాలయ్య, అనిల్, సాయికుమార్, సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు. గాంధారిలో కిష్టయ్య చిత్ర పటానికి పూలమాల వేసి తెలంగాణ కోసం ఆయన చేసిన ప్రాణ త్యాగాన్ని స్మరించుకున్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు తూర్పు రాజు, రెడ్డి రాజు, లైని రమేశ్, సంగని బాబా, నర్సింహులు, రవి తదితరులు పాల్గొన్నారు. బాన్సువాడలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కిష్టయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్, మాజీ వార్డు సభ్యుడు మోచి గణేశ్, రమేశ్ యాదవ్, గౌస్, చాకలి సాయిలు, మహేశ్, రాము తదితరులు పాల్గొన్నారు. ముదిరాజ్ మహాసభ ప్రతినిధులతో కలిసి రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్ పోలీసు కిష్టయ్య వర్ధంతి నిర్వహించారు. కిష్టయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వర్ధంతి సంస్మరణ సభ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా మాజీ కన్వీనర్ అంజిరెడ్డి, నాయకులు ఎజాజ్, లింగమేశ్వర్, విఠల్, లింగం, జిన్న రఘురామయ్య, ఖాలీక్, చందూరి నారాయణ తదితరులు పాల్గొన్నారు. బిచ్కుందలో నిర్వహించిన కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు సాయిరాం, హన్మాండ్లు, గోపి, దత్తు, అంజయ్య, సచిన్, పిట్ల సాయిలు, దుబ్బ సాయిలు, పుట్ట విఠల్, పిట్ల ప్రకాశ్, లంకల పవన్, లంకల రాజు తదితరులు పాల్గొన్నారు.

పోచారం బ్యాక్ వాటర్‌లో దూకి యువకుడి ఆత్మహత్య

అనిల్‌కుమార్(ఫైల్)

లింగంపేట, డిసెంబర్ 1: లింగంపేటలోని పోల్కంపేట గ్రామానికి బాసు అనిల్ కుమార్ (33) పోచారం బ్యాక్ వాక్ వాటర్‌లో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు ఏఎస్సై ప్రకాశ్ ఆదివారం తెలిపారు. మద్యానికి బానిసైన అనిల్ గతంలోనూ పలుమార్లు ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు చెప్పారు. మద్యం మానేయాలని పలుమార్లు సూచించినప్పటికీ అతడిలో మార్పు రాకపోవడంతో గత సంవత్సరం అనిల్ భార్య భవాని పుట్టింటికి వెళ్లిపోయిందని తెలిపారు. అనిల్‌కుమార్ నవంబర్ 28వ తేదీన ఇంట్లోంచి వెళ్లిపోయినట్లు తెలిపారు. తిరిగి రాకపోవడంతో కుటుంబీకులు గాలించారని తెలిపారు. శనివారం ఉదయం గ్రామ శివారులోని పోచారం బ్యాక్ వాటర్ సమీపంలో గడ్డపై అనిల్ దుస్తులు, చెప్పులు, ద్విచక్ర వాహనం గుర్తించినట్లు చెప్పారు. శనివారం రోజంతా గాలించినా ఆచూకీ లభించలేదన్నారు. ఆదివారం ఉదయం నీటిలో అనిల్ మృతదేహం తేలినట్లు తెలిపారు. మృతుని సోదరుడు గంగయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎల్లారెడ్డి ప్రభుత్వ దవాఖానకు తరలించి విచారణ చేపడుతున్నట్లు చెప్పారు. మృతునికి భార్య, కుమారుడు, కూతురు ఉన్నట్లు ఏఎస్సై వివరించారు.

ఏడుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్

లింగంపేట(తాడ్వాయి), డిసెంబర్ 1: తాడ్వాయి మండలంలోని చిట్యాల గ్రామ శివారులో పేకాడుతున్న ఏడుగురిని పట్టుకున్నట్లు ఎస్సై వెంకటేశ్వర్లు ఆదివారం తెలిపారు. గ్రామంలో పేకాడుతున్నట్లు అందిన పక్కా సమాచారం మేరకు శనివారం రాత్రి దాడి చేసి ఏడుగురిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నామని, వారి నుంచి రూ.13వేల నగదు, ఏడు సెల్ ఫోన్లు, ఏడు ద్విచక్ర వాహనాలు, పేకముక్కలు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. వారిని కోర్టులో హాజరు పర్చనున్నట్లు ఎస్సై వివరించారు.

'ఈర్షద్‌ను సస్పెండ్ చేయాలి'

రామారెడ్డి, డిసెంబర్ 1: సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు ప్రధాన అనుచరుడు ఈర్షద్‌ను కాంగ్రెస్ పార్టీ నుంచి తొలగించాలని పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గీరెడ్డి మహేందర్‌రెడ్డి ఆదివారం జిల్లా అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్‌లో 40ఏండ్ల నుంచి కష్టపడి పనిచేస్తున్న సీనియర్ నేతల గురించి తప్పుడు ఆరోపణలు, అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నాడని పేర్కొన్నాడు. పార్టీ ప్రతిష్టను దెబ్బతీస్తున్న ఈర్షద్‌ను పార్టీ నుంచి తొలగించాలని వినతిపత్రం అందజేసినట్లు చెప్పారు.

ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

బీబీపేట్, డిసెంబర్ 1: ఆన్‌లైన్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై ప్రభాకర్ ప్రజలకు సూచించారు. ఈమేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇటీవల సైబర్ నేరాల సంఖ్య పెరిగిపోతున్నదని, గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసిన డెబిట్, క్రెడిట్ కార్డులను అప్‌డేట్ చేయాలని, బహుమతి వచ్చిందని ప్రాసెసింగ్ ఫీజు కోసం డబ్బులు పంపాలని అడుగుతారని తెలిపారు. వారి మాటలు నమ్మవద్దని, డబ్బులు పంపొద్దని సూచించారు. ప్రభుత్వ పథకాలకు సంబంధించి లోన్ మంజూరయ్యిందని, వివిధ రకాల యాప్‌లు డౌన్‌లోడ్ చేసుకోవాలని చెబుతారని, వాటిని ఇన్‌స్టాల్ చేసి వివరాలను నమోదు చేస్తే బ్యాంకు ఖాతాలోని డబ్బులు సైబర్ నేరాగాళ్ల ఖాతాలోకి వెళ్తాయని పేర్కొన్నారు. అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్‌తో అప్రమత్తంగాఉండాలని సూచించారు. సైబర్ నేరాల బారినపడకుండా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

ఆర్థిక సహాయం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మాచారెడ్డి, డిసెంబర్ 1: మండలంలోని ఘన్‌పూర్ గ్రామానికి చెందిన సిరికొండ ఇంద్రవ్వ అనారోగ్యంతో శనివారం మృతిచెందింది. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ గ్రామ నాయకులు బాధిత కుటుంబానికి రూ.ఐదు వేల ఆర్థిక సహాయం అందజేశారు. కుటుంబానికి అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మల్లేశ్‌యాదవ్, మాజీ సర్పంచ్ సుదర్శన్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ ఎడపల్లి శ్రీనివాస్, దయాకర్ రావు, రాజేందర్, రాజు, శ్రీధర్‌రావు, రమేశ్‌స్వామి, దేవయ్య, రమేశ్, నాంపల్లి, భూమయ్య, సతీశ్‌బాబు, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప మాలధారులకు భిక్ష

అయ్యప్ప ఆలయంలో పూజ చేస్తున్న మాలధారులు

ఎల్లారెడ్డి రూరల్, డిసెంబర్ 1: అయ్యప్ప మాలధారులకు ఎల్లారెడ్డి బల్దియా చైర్మన్, అయ్యప్ప ఆలయ కమిటీ అధ్యక్షుడు పద్మ శ్రీకాంత్ ఆదివారం భిక్ష ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో నాయకులు సుభాష్ అప్ప, మంచిర్యాల విద్యాసాగర్, నునుగొండ శ్రీనివాస్, గురుస్వాములు మురళి, ఒంటరి కృష్ణారెడ్డి, డాక్టర్ సాయిలు, ప్యాలాల రాములు, జక్కుల యాదగిరి, అవుసుల సంతోష్‌కుమార్, రాజేందర్‌నాథ్, ఈశ్వర్‌గౌడ్, ఓర సంతోష్‌కుమార్, మామిడి అరవింద్, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డిలో 2కే రన్

2కే రన్‌ను ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

కామారెడ్డి, డిసెంబర్ 1: కామారెడ్డిలో జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన 2కే రన్‌ను అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. మున్సిపల్ కార్యాలయం నుంచి ప్రభుత్వ జూనియర్ కాలేజీ వరకు రన్ కొనసాగ